కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను కలిసిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా లక్ష్మీనారాయణ

వీటీడీఏ పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అధికారులతో ప్రత్యేక సమావేశం

కలెక్టరేట్, జూలై26: వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్‌అథారిటీ (వీటీడీఏ) పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీటీడీఏ పనులపై కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీటీడీఏ పనులు ఎప్పుడు మొదలుపెట్టారు? ఎక్కడి వరకు పూర్తయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుడి చెరువులో బండ్ అండ్ పార్క్ పనులను ₹12కోట్లతో మొదలు పెట్టామని, వచ్చే నెలాఖరులోగా పూర్తి చేస్తామని టూరిజంశాఖ అధికారులు కలెక్టర్‌కు సమాధానం చెప్పారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో దాదాపు ఎకరం విస్తీర్ణంలో ₹2 కోట్లతో మున్సిపల్ పార్క్ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని తిప్పాపూర్, మారుపాకలో మోడల్ లేఅవుట్ పనులు త్వరలో పూర్తికానున్నాయని చెప్పారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించి, ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. శివార్చన స్టేజ్ పనులపై సమీక్షించారు. ఇక్కడ రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, టూరిజంశాఖ డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్, ఆలయ ఈఈ రాజేశ్, డీఈ రఘునందన్, వీటీడీఏ సెక్రటరీ అన్సారీ, ఏస్టేట్ ఆఫీసర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రిన్సిపాల్

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డా బీ లక్ష్మీనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను శుక్రవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ప్రొఫెసర్, హెచ్‌వోడీ డిపార్ట్‌మెంట్ పాథాలజీ డా బీ లక్ష్మీనారాయణకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్‌గా ప్రొఫెసర్, హెచ్‌వోడీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అనస్తిషియా డా ఎన్ నాగార్జున చక్రవర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించగా, ఆయన కూడా కలెక్టర్‌ను కలిశారు.

బదిలీలు నిలిపివేయాలి

వేములవాడ, జూలై 26: రాష్ట్రంలోని ఆలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల బదిలీలను వెంటనే ప్రభుత్వం నిలుపుదల చేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముందస్తు సమాచారం లేకుండా బదిలీలు చేపట్టడంతో రెండు మూడు వందల కిలోమీటర్ల పరిధిలోని దేవాలయాలకు బదిలీ చేస్తే కుటుంబాలు దూరం అవుతాయన్నారు. విద్యా సంవత్సరం కూడా ప్రారంభమైనందున ఉద్యోగుల పిల్లలకు కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే బదిలీలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బదిలీ ప్రక్రియలో పూర్తిగా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, ఉద్యోగుల పక్షాన తాము ఉండి కొట్లాడుతామని తెలిపారు.

అమర జవాన్లకు ఘన నివాళి

వేములవాడ: అమర జవాన్లకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న యువ ఫౌండేషన్ సభ్యులు

వేములవాడ, జూలై 26: పట్టణంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లకు యువ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుడిసెల రాజశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాకిస్తాన్‌తో 1999 జూలై 26న జరిగిన యుద్ధంలో విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్ జరుపుకొంటున్నామని చెప్పారు. ఇక్కడ అగ్నివీర్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు, మార్నింగ్ క్రికెట్ క్లబ్ సభ్యులు, యూత్ సభ్యులు ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, జూలై 26: జిల్లా కేంద్రంలో శుక్రవారం మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కార్గిల్‌లేక్ వద్ద మాజీ సైనికులను సత్కరించి.. అమరవీరులకు నివాళులర్పించారు. ఇక్కడ బీజేపీ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

చందుర్తి, జూలై 26: స్వామి వివేకానంద సేవాసమితి, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అమర జవాన్లకు నివాళులర్పించారు. ఇక్కడ పాటి సుధాకర్, లోకోజి సతీశ్, గొల్లపల్లి సాయి కృష్ణ, జాల గంగాధర్, కొట్టె రాజు, ఎలమల లక్ష్మణ్, కొట్టె రాహుల్, ఉప్పుల మణికంఠ, లక్క వెంకటేశ్, లక్క సాయి, కొట్టె వంశీ, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలలో సమస్యల తిష్ఠ

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మైదానంలో నిలిచిన వర్షపు నీరు

- ఉరుస్తున్న తరగతి గదులు.. తడుస్తున్న పాఠ్యపుస్తకాలు
- చెరువును తలపిస్తున్న మైదానం
- అధ్వానంగా టాయిలెట్లు
- ఇబ్బందిపడుతున్న విద్యార్థులు

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు తిష్ఠవేశాయి. ఫస్టియర్‌లో 165, సెకండియర్‌లో 170మందితో కలిపి 335 మంది విద్యార్థులు కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. కళాశాలలో సమస్యలు తాండవం చేస్తుండడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. తరగతి గదులన్నీ వర్షానికి ఉరుస్తుండగా, పాఠ్యపుస్తకాలు తడుస్తున్నాయి. మైదానంలోకి వరద చేరి చెరువును తలపిస్తున్నది. మైదానంలో నిలుస్తున్న నీటితో విద్యార్థినులు కనీసం మరుగుదొడ్డి వైపు వెళ్లలేని దుస్థితి. ఇక విద్యార్థులకు మాత్రం ఒంటికి వస్తే బయటకు వెళ్లాల్సిన దుర్భర పరిస్థితి నెలకొన్నది.
– వేములవాడ, జూలై 26

కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ వృత్తి విద్య కోర్సులలో ఆఫీస్ అసిస్టెంట్స్, పర్యాటక-ఆతిథ్యం, మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 335మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, ఇందు కోసం 14తరగతి గదులు కేటాయించారు. అయితే వర్షపు నీరు స్లాబ్ నుంచి లీకై.. 12తరగతి గదిలో పడుతున్నాయి. గోడ లు సైతం తడిసిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. మరోవైపు విద్యుత్ లైట్ల వద్ద కూడా వర్షపు నీరు పడుతుండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వర్షపు నీరు పడి పాఠ్య పుస్తకాలు తడుస్తున్నాయి. వర్షం కురిసిన ప్రతిసారి వరద కళాశాల మైదానంలోకి చేరి చెరువును తలపిస్తుండగా, విద్యార్థినులు మరుగుదొడ్ల వైపు కూడా వెళ్లలేని దుస్థితి ఏర్పడుతున్నది. ఇక వాటి నిర్వహణ కూడా దుర్భరంగా ఉన్నది. మరోవైపు విద్యార్థులకు కనీసం మరుగుదొడ్లు లేకపోవడంతో కళాశాల బయటకు వెళ్లాల్సివస్తున్నదని వాపోయారు.

వర్షం వస్తే భయమైతాంది..

వర్షం వచ్చిన రోజున క్లాస్ రూమ్ వర్షపు నీటితో తడిసిపోతుంది. మైదానంలో వరద నీరు వచ్చి చేరుతున్నది. కనీసం బయటకు కూడా వెళ్లడానికి వీలులేకుండా మైదానం మొత్తం బురదగా మారుతుంది. విద్యుత్ లైట్లపై వర్షపు నీరు పడుతుంది. షాక్ కొడుతుందేమోనని భయమైతాంది.

– అమూల్య జూనియర్ కళాశాల విద్యార్థిని

మరమ్మతులకు అంచనా వేశాం..

కళాశాలలో రూ.10లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణానికి ఇప్పటికే టెండర్ ప్రక్రియ ముగిసింది. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. తరగతి గదులు వర్షపు నీటితో తడుస్తున్నాయి. విద్యాశాఖకు సంబంధించిన ఇంజినీరింగ్ అధికారులు మరమ్మతులకు కూడా అంచనాలు వేశారు. కళాశాలలోని సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– ప్రమోద్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ (వేములవాడ)

బురదమయమైన కళాశాలలోకి వెళ్లే దారి

తరగతి గదిలో వర్షం నీటితో తడిచిన గోడలు, స్లాబ్

తరగతి గదిలో మూలన పడుతున్న వర్షం

నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టుకు ఇంటర్వ్యూ

రుద్రంగి, జూలై 26: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంఈవో శ్రీనివాస దీక్షితులు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. డీఈవో ఆదేశానుసారం రుద్రంగి కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ పోస్టు కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తహసీల్దార్, ఎంపీవో సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు ఎంఈవో తెలిపారు. 9మంది దరఖాస్తు చేసుకోగా, ఇంటర్వ్యూకు 8 ంది హాజరయ్యారని చెప్పారు.

మెరుగైన సేవలందించాలి

గంభీరావుపేట, జూలై26: ఆరోగ్య కేంద్రానికి విచ్చేస్తున్న వారికి మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా ఉప వైద్యాధికారి రాజగోపాల్ సూచించారు. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ, ఓపీ, ఐపీ అందిస్తున్న తదితర సేవలపై రిజిష్టర్లను పరిశీలించారు. సమయ పాలన పాటిస్తూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఇక్కడ వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, సీహెచ్‌వోలు ఉన్నారు.

గంజాయిపై ఉక్కుపాదం

గంజాయి కిట్లను ఆవిష్కరిస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

తెలంగాణ చౌక్, జూలై 26: జిల్లాను గంజాయి రహితంగా మార్చడానికి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో గంజాయి సేవించిన వారిని సులభంగా గుర్తించే విధంగా కిట్లను శుక్రవారం నుంచి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. డ్రంకెన్ డ్రైవ్ తరహాలోనే తరుచూ తనిఖీలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. జిల్లాలో ఈ కిట్ల సాయంతో పరీక్షలు నిర్వహించి గంజాయి సేవించిన, సరఫరా చేసిన 8మందిపై కేసులు నమోదు చేసి 390గ్రాములు, 5గంజాయి సిగరెట్లు స్వాధీనం చేసినట్లు తెలిపారు. ఇక్కడ ఏఎస్పీ చంద్రయ్య ఉన్నారు.

నలుగురి అరెస్ట్

తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్‌కు చెందిన వీరబోయిన అజయ్ డ్రైవర్‌గా పని చేస్తూ జల్సాలకు అలువాటుపడ్డాడు. గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న నేపథ్యంలో అతడి దగ్గర నుంచి 100గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసినట్లు టౌన్ సీఐ కే కృష్ణ తెలిపారు. అలాగే చిన్నబోనాలకు చెందిన ఆవునూరి ప్రశాంత్, పండుగ మహేశ్, సందవేని మహేశ్ గంజాయి కిట్ టెస్టులో పట్టబడ్డారు. వీరి వద్ద నుంచి 50గ్రాముల గంజాయి, 5సిగరెట్లు స్వాధీనం చేసినట్లు సీఐ వెల్లడించారు.

ఎల్లారెడ్డిపేట, జూలై 26: దుమాల బ్రిడ్జి వద్ద మండల కేంద్రానికి చెందిన చింతకింది భానుచందర్, గోనె ఉదయ్ అనుమానాస్పదంగా తిరుగుతున్నట్టు సమాచారం రావడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా, గంజాయి విక్రయిస్తున్నట్టు తెలిపారని సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు. ఇక్కడ ఎస్ఐ రమాకాంత్, తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట, జూలై 26: మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జమీర్ గంజాయికి అలవాటు పడి సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలంలో కొందరి వద్ద కొనుగోలు చేసేవాడు. మిగిలినది ఇల్లంతకుంట మండలం అనంతారంలో విక్రయించడానికి అటోలో వస్తుండగా, సమాచారం మేరకు జూనియర్ కళాశాల వద్ద వాహనాన్ని తనిఖీ చేయగా, 100గ్రాముల గంజాయి, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని సీఐ మొగిలి తెలిపారు. ఇక్కడ ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జూలై 26: జిల్లాలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిన పని చేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు డీఈవో రమేశ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు స్థానికులై ఉండాలని, 1వ నుంచి 7 తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్ ఆధారంగా స్థానికత నిర్ధారిస్తామని, 18 నుంచి 45ఏండ్ల వయసు కలిగిఉండాలన్నారు. గంభీరావుపేట, కోనరావుపేటలో అకౌంటెంట్, వేములవాడ అర్బన్ విద్యాలయంలో ఏఎన్ఎం పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్నవారు డీఈవో ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం వెబ్‌సైట్‌ను (https://rajanna sircilla.telangana.gov.in) సందర్శించాలన్నారు.

ఆయాల ప్రమోషన్ల కోసం..

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేండ్ల సర్వీస్ పూర్తి చేసి, ఇంటర్మీడియట్ పాసైన ఆయాలు ప్రమోషన్ కోసం ఈనెల 30లోగా సీడీపీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి పీ లక్ష్మీరాజం ఒక ప్రకటనలో సూచించారు. ఎవరు కూడా దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. పూర్తి పారదర్శకంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా స్వీయ పర్యవేక్షణలో ఎంపికలు జరుగుతాయన్నారు. జిల్లా సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు.

'మేర బంధు' అమలు చేయాలి

మాట్లాడుతున్న ఓదెల శ్రీనివాస్, పక్కన మునిగాల రాము

సిరిసిల్ల టౌన్, జూలై 26: గత ప్రభుత్వం అమలు చేసిన దళితబంధు తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం మేరబంధును అమలు చేయాలని, మేర కులస్తులను బీసీ(డీ) నుంచి బీసీ(ఏ) లోకి మార్చాలని తెలంగాణ మేర సంఘం జిల్లా అధ్యక్షుడు ఓదెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేర కులస్తులకు ప్రస్తుత పోటీ ప్రపంచంలో జీవ నస్థితి కష్టంగా మారందన్నారు. టైలర్ దుకాణాలకు ఉచిత విద్యుత్ అందించాలని, రూ.10లక్షల జీవిత బీమా అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మేర సంఘం జేఏసీ రాష్ట్ర చైర్మ న్ మునిగాల రాము మాట్లాడుతూ, జిల్లాలో ఐదు వేల కుట్టు మిషన్లతో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరారు. సమావేశంలో తెలంగాణ మేర సంఘం జేఏసీ నాయకులు కీర్తి జయంత్, గట్ల పద్మనాభం, శీలం నగేశ్, దీకొండ లక్ష్మణ్, దీకొండ శేషగిరి, రామగిరి శ్రీనివాస్, రామగిరి ఈశ్వర్, మోహన్, గణేశ్, శ్రీని వాస్, నర్సయ్య పాల్గొన్నారు.

విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి

బడ్జెట్ పత్రాలను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సిరిసిల్ల టౌన్, జూలై 26: బడ్జెట్‌లో విద్యారంగానికి ని ధులు కేటాయించకుండా ప్ర భుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్, కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ విమర్శించారు. శుక్రవారం జిల్లా కేం ద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. బడ్జెట్‌లో మాత్రం నిరాశ మిగిల్చిందన్నారు. బడ్జెట్.. అంకెల గారడీని తలపిస్తున్నదన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యా రంగానికి 30శాతం బడ్జెట్ కేటాయిస్తూ సవరణ చేయాలని, లేదంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్, నాయకులు అనిల్, రవి, తరుణ్, అరుణ్, బాలకృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

రాజన్న ఆలయానికి నిధులు కేటాయించండి

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వేములవాడ, జూలై 26: రాజన్న ఆలయాభివృద్ధికి ఏటా నిధులు కేటాయించాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు నిరసన చేసేవారని.. ఇప్పుడేమో అధికారంలోకి వచ్చాకా మర్చిపోయారా.. అని ప్రభుత్వాన్ని వేములవాడ బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వేములవాడ ఆలయానికి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయానికి నిధులు కేటాయించకపోవడం ప్రభుత్వం అసమర్థ పాలనకు నిదర్శమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాక ప్రజల పక్షాన అడుగుతామని స్పష్టం చేశారు. ఇక్కడ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేశ్, మనోజ్, వివేక్‌రెడ్డి, బిల్లా కృష్ణ, నామాల శేఖర్, సగ్గ రాహుల్, నర్సయ్య, కిరణ్, మోక్షిత్, వెంకటేశ్, శివారెడ్డి ఉన్నారు.

జూనియర్ కళాశాలలో వన మహోత్సవం

ఎల్లారెడ్డిపేట, జూలై 26: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీఐఈవో మోహన్ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.

చదువుపై ఆసక్తి పెంచాలి: డీఈవో

వీర్నపల్లి, జూలై 26: విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించి, వారితో సమావేశమైయ్యారు. అనంతరం మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న డీఈవో రమేశ్‌కుమార్

జావలిన్ డే పోటీలు

సిరిసిల్ల టౌన్, జూలై 26: జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 3వ జావలిన్ డే పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక్కడ ప్రతిభన చూపిన క్రీడాకారులను ఆగస్టు 7న రంగారెడ్డి జిల్లాలో జరిగే స్టేట్ మీట్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. వివరాల కోసం ఆర్గనైజింగ్ సెక్రటరీ కనకం శ్రీనివాస్‌ను (7901464456, 939288 0231) ను సంప్రదించాలని సూచించారు.

పీహెచ్‌సీ పరిశీలన

ముస్తాబాద్, జూలై 26: జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజగోపాల్‌రావు శుక్రవారం పోతుగల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. దవాఖానలో రికార్డులు, పేషంట్ల వివరాలు, ఫార్మసీ గది, ల్యాబ్ టెక్నిషయన్ గది, పరిసరాలను పర్యవేక్షించారు. కొండాపూర్‌లో చేపట్టిన ఫ్రైడే డ్రైడే ప్రోగ్రామ్‌ను పరిశీలించారు. ఇక్కడ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ గీతాంజలి, హెచ్‌సీవో, పీహెచ్ఎన్, తదితరులు ఉన్నారు.

రహదారికి మరమ్మతులు

బోయినపల్లి, జూలై 26: మండల కేంద్రంలో మోడల్‌స్కూల్‌కు వెళ్లే రహదారి గుంతలమయమై ప్రయాణం నరకంగా మారింది. నాయకులు, యువకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఎంపీడీవో జయశీల శుక్రవారం మొరం పోయించి మరమ్మతులు చేయించారు.

రెయిన్‌కోట్ల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, జూలై 26: పదిరలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు శుక్రవారం రెయిన్‌కోట్స్, హ్యాండ్ గ్లవ్స్, హ్యాండ్‌వాష్ అందించినట్లు ఎంపీవో రాజు తెలిపారు. ఇక్కడ కార్యదర్శి సారిక, సిబ్బంది ఉన్నారు.

పశు వైద్యాధికారుల బదిలీ

బోయినపల్లి, జూలై 26: మండల పశు వైద్యాధికారి రమేశ్ కరీంనగర్ పశు వైద్య శాలకు బదిలీఅయ్యారు. ఆయన స్థానంలో ఇల్లంతకుంట మండలం నుంచి సతీశ్ ఇక్కడికి వచ్చి బాధ్యతలు చేపట్టారు.

చందుర్తి, జూలై 26: బదిలీపై వెళ్తున్న మండల పశు వైద్యాధికారి నితిన్‌కుమార్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజాప్రతినిధులు, సిబ్బంది సన్మానించారు. ఇక్కడ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

తహసీల్దార్ వెంకటలక్ష్మి ..

సిరిసిల్ల రూరల్, జూలై 26: తంగళ్లపల్లి తహసీల్దార్ వెంకటలక్ష్మి బదిలీ అయ్యారు. ఎన్నికల నేపథ్యంలో బదిలీపై వచ్చిన ఆమె, ప్రస్తుతం కరీంనగర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ నెల 23న రిలీవ్ కాగా, డీటీ భూపేశ్ ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టారు. రెండు రోజుల్లో నూతన తహసీల్దార్ వెంకటలక్ష్మి పదవీ బాధ్యతలు స్వీకరించనున్నట్టు సమాచారం.

ఆత్మహత్య కేసులో భర్త అరెస్ట్

ముస్తాబాద్ జూలై 26: వెంకట్రావుపల్లెలో ఈ నెల 24 ఎనుగంటి రేఖ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న కేసులో ఆమె భర్త ఆంజనేయులును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు డీఎస్పీ చంద్రశేఖర్ తెలిపారు. రేఖ తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు ఆంజనేయులును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు.

సుత్తెతో వృద్ధురాలిపై దాడి

ఎల్లారెడ్డిపేట, జూలై 26: పాత కక్షలను మనసులో పెట్టుకుని బొప్పాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు ర్యాకం నర్సవ్వపై గ్రామానికి చెందిన బత్తుల రాజు శుక్రవారం సుత్తెతో దాడి చేశాడు. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడిన నర్సవ్వను స్థానికులు దవాఖానకు తరలించారు. కాగా, ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

పాలిసెట్ ప్రత్యేక విడుత ప్రవేశాలు

వేములవాడ రూరల్, జూలై 26: ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రత్యేక విడుత ప్రవేశాలకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిందని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఈ నెల 27న ధ్రువపత్రాల పరిశీలన, 27, 28 తేదీల్లో వెబ్‌ఆప్షన్లు నమోదు చేసుకోవాలన్నారు. 31న సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. మొదటి, రెండో విడుత సీటు రానివారు, వచ్చిన చేరనివారు, కోర్సు మార్చుకునే విద్యార్థులు తమ అభిరుచి మేరకు వీలైన ఎక్కువగా ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలన్నారు. ఇంటర్నల్ స్లైడింగ్ కోసం ఆగస్టు 5,6 తేదీల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిగిలిన సీట్ల కోసం ఆగస్టు 8న స్పాట్ అడ్మిషన్ ప్రకటనను విడుదల చేయన్నుట్టు వెల్లడించారు.

ఘనంగా ఆషాఢం బోనాలు

ఇల్లంతకుంట: పోతరాజుల వేషధారణలో చిన్నారులు

ఇల్లంతకుంట, జూలై 26: మండల కేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్ ఆధ్వర్యంలో